# మైసమ్మ సొమ్ము స్వాహా

- అబ్బనికుంట ఆలయ టెండర్లలో గోల్‌మాల్
- ఇష్టారాజ్యంగా టెండర్ అనుమతులు
- ఆలయ ఆదాయానికి అధికారుల గండి

వరంగల్ చౌరస్తా, అక్టోబర్ 21: అబ్బనికుంట శ్రీమహేశ్వరి(మైసమ్మ) దేవాలయ ఆదాయాన్ని కొందరు వ్యాపారులు, అధికారులు కుమ్మక్కై మింగేస్తున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. టెండర్ల పేరుతో అక్రమాలకు తెరలేపిన అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆలయాన్ని చాలాకాలంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా ఆలయ అభివృద్ధిపై దృష్టిసారించని అధికారులు టెండర్లకు మాత్రం తలుపులు తెరిచారు. నిబంధనలను తుంగలో తొక్కి మరీ వ్యాపారులకు వెసులుబాటు కల్పించారు. కొబ్బరికాయల అమ్మకం, ప్రసాద విక్రయం, కొబ్బరి ముక్కల సేకరణ, పూజా సామగ్రి అమ్మకానికి ఈ ఏడాది ఆగస్టు 29న దేవాదాయ శాఖ పర్యవేక్షకుడు సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి శేషగిరి టెండర్ ప్రక్రియను ఆలయ ఆవరణలో నిర్వహించారు. ఎక్కువ మొత్తానికి టెండర్ దక్కించుకున్న వారు వేలం పాడిన నగదు మొత్తాన్ని అదే రోజు కార్యాలయ ముగింపు సమయానికి (ఆఫీస్ క్లోజింగ్ టైం) చెల్లించాలని టెండర్ ప్రకటన కరపత్రంలో నిబంధన పెట్టారు. బోయిన స్వరూప రూ.2లక్షల 73వేలకు



చింతల్ అబ్బనికుంట మైసమ్మ గుడి

కొబ్బరికాయల అమ్మకం, మేరుగు చంద్రయ్య కొబ్బరి ముక్కల సేకరణతోపాటు ప్రసాద విక్రయానికి రూ.65వేలకు టెండరు దక్కించుకున్నారు. పూజా సామగ్రి విక్రయానికి ఒకే వ్యక్తి దరావత్ చెల్లించడంతో వేలం పాట వాయిదా వేశారు. మళ్లీ అక్టోబర్ 20న టెండర్ నిర్వహించగా రూ.21వేలకు ఓ వ్యాపారి దక్కించుకున్నట్లు తెలిసింది. ఇక్కడి వరకు సజావుగా సాగిన ప్రక్రియను అధికారులు ఆతర్వాత పక్కదారి పట్టించారు. కొబ్బరికాయల విక్రయ టెండర్ రూ.2లక్షల 73వేలు దక్కించుకున్న బోయిన స్వరూప అదే రోజు పూర్తి మొత్తాన్ని చెల్లించాల్సి ఉండగా, నిబంధనలను పక్కన పెట్టి రూ.లక్షా 20వేలు తీసుకొని అనుమతులు మంజూరు చేశారు. టెండర్ పాడిన మొత్తం చెల్లించనందున ఆమెను తప్పించి, ఆ తర్వాత పాటదారుకు అనుమతులు మంజూరు చేయాల్సి ఉంటుంది. లేకుంటే టెండరు రద్దు చేసి మళ్లీ నిర్వహించాలి. కానీ అవేమీ పట్టించుకోకుండా సదరు మహిళకు టెండర్ అనుమతులు ఇవ్వడాన్ని భక్తులు తప్పుపడుతున్నారు. దేవాలయానికి ఆదాయం సమకూర్చేందుకు నిర్వహించిన టెండర్ ప్రక్రియను అధికారులు స్వలాభం కోసం వినియోగించుకుంటున్నాని మండిపడుతున్నారు. సుమారు రూ.లక్షా 50వేలు దేవాలయ ఖాతాలోకి కాకుండా సొంత ఖాతాల్లోకి మళ్లించుకున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు. ఆ డబ్బులను అక్రమార్కుల నుంచి వసూలు చేసి ఆలయ అభివృద్ధికి వినియోగించాలని భక్తులు కోరుతున్నారు.



అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

## దుర్గా మాత ఎమ్మెల్యే అరూరి పూజలు

హసన్‌పర్తి, అక్టోబర్ 21: శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రేటర్ 1వ డివిజన్‌లోని ముచ్చర్లలో దుర్గమాతను శనివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే భోజనం వడ్డించి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు సూరం ప్రమోద్‌కుమార్ పాల్గొన్నారు.

## 'చల్లా'ను భారీ మెజార్టీతో గెలిపించాలి

దామెర, అక్టోబర్ 21: బీఆర్‌ఎస్ పరకాల నియోజకవర్గ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గండు రామకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని పులుకుర్తి, పసరగొండ గ్రామాల్లో బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దామెరను మండలాన్ని ఏర్పాటు చేయడంతోపాటు ప్రభుత్వ కార్యాలయాలను తీసుకువచ్చిన ఘనత చల్లాకే దక్కిందన్నారు. గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేశారని తెలిపారు. వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, సర్పంచ్‌లు గోవిందు అశోక్, మేడిపల్లి సాంబయ్య, ఎంపీటీసీలు గోవిందు సంధ్యా అశోక్, పీఏసీఎస్ చైర్మన్ బొల్లు రాజు, మండల కో ఆప్షన్ సభ్యులు అక్తర్, పీఏసీఎస్ డైరెక్టర్ గుండా చంద్రమోహన్, చెక్కర సంతోష స్వామి, ఏఎంసీ వైస్ చైర్మన్ దాడి మల్లయ్య, దామెరుప్పుల శంకర్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ముదిగొండ కృష్ణమూర్తి, యూత్ మండల అధ్యక్షుడు మెంతుల రాజు, పార్టీ గ్రామ అధ్యక్షులు ఎడ్ల గోపాల్, నాగరాజు, కొత్త భాస్కర్, దురిషెట్టి రమేశ్, మాజీ ఎంపీటీసీలు జానపట్ల సుమలత, కమలాకర్, గోవిందు ప్రభాకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రామకృష్ణ

## జాతీయ రహదారిపై గుంతల పూడ్చివేత

రాయపర్తి, అక్టోబర్ 21: మండలంలోని మైలారం గ్రామం వరంగల్–ఖమ్మం జాతీయ రహదారిపై ప్రమాదకరంగా మారిన గుంతలను సర్పంచ్ లేతాకుల సుమతీ యాదవరెడ్డి సారథ్యంలో శనివారం పంచాయతీ సిబ్బంది పూడ్చివేశారు. సద్దుల బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో గ్రామంలో ఆడబిడ్డల రాకపోకలు, ప్రయాణికుల సౌకర్యార్థం గుంతలను పూడ్చి వేయించినట్లు సర్పంచ్ తెలిపారు.


**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్** (APGVB)
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
రాంనగర్ శాఖ, వరంగల్ అర్బన్ జిల్లా, రీజినల్ ఆఫీస్ : వరంగల్

**స్వాధీనతా ప్రకటన**
**రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు)**

దిగువ సంతకందారు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రాంనగర్ శాఖ, హన్మకొండ జిల్లా** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ తెలిపిన రుణగ్రహీత: **1) శ్రీ గోపిరెడ్డి రాజేందర్, తండ్రి రాములు** మరియు **2. శ్రీమతి గోపిరెడ్డి రమాదేవి, భర్త గోపిరెడ్డి రాజేందర్,** R/o. ఇంటి నం. 11-22-239 (కొత్త), ఇంటి నం. 11-22-161(పాత), కాశీబుగ్గ, వరంగల్–506002 వారికి **17-12-2022** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **17-12-2022** నాటికి రూ. **16,29,350/- (పదహారు లక్షల ఇరవై తొమ్మిది వేల మూడు వందల యాభై రూపాయలు మాత్రమే)** మరియు **18-12-2022** నుండి కాంట్రాక్చువల్ రేట్ వంతున భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ।। వాటితో కలిపి తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.

రుణగ్రహీత/హామీదారు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **17 అక్టోబర్ 2023న** నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **17-12-2022** నాటికి రూ. **16,29,350/- (పదహారు లక్షల ఇరవై తొమ్మిది వేల మూడు వందల యాభై రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీ, వ్యయాలు మొ।। వాటితో కలిపి సదరు మొత్తం కొరకు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, రాంనగర్ శాఖ, హన్మకొండ జిల్లా** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్–సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ**
వరంగల్, కాశీబుగ్గ వద్ద గల 147.23 చదరపు గజాల ప్లాట్ విస్తీర్ణంలో ఇంటి నం. 11-23-239(కొత్త), ఇంటి నం. 11-22-161(పాత) తూర్పు: రోడ్డు, పడమర: కుసుమ సమ్మయ్య స్థలం, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: జి. సరోజన ఇల్లు.

**తేది: 17-10-2023** | సం/-
**ప్రదేశం: వరంగల్** | అధీకృత అధికారి/రీజినల్ మేనేజర్,
**అకౌంట్ నం.: HL 73138731828** | ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్.

**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్** (APGVB)
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
కాశీబుగ్గ శాఖ, వరంగల్ అర్బన్ జిల్లా, రీజినల్ ఆఫీస్ : వరంగల్

**స్వాధీనతా ప్రకటన**
**రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి కొరకు)**

దిగువ సంతకందారు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, కాశీబుగ్గ శాఖ, వరంగల్ జిల్లా** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నెం.3 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత: **1) శ్రీ మహమ్మద్ ఖాజా మియా, తండ్రి అఫ్జల్, 2) మహమ్మద్ ఖాజా బేగం భర్త ఖాజా మియా,** నివాసం: ఇంటి నం. 10-6-16/1, చార్‌బౌలి, వరంగల్ వారికి 25-07-2023 తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం **25-07-2023** నాటికి రూ. **2,51,412.04/- (రెండు లక్షల యాభై ఒక్క వేల నాలుగు వందల పన్నెండు రూపాయల నాలుగు పైసలు మాత్రమే)** మరియు **26-07-2023** నుండి కాంట్రాక్చువల్ రేట్ వంతున భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొ।। వాటితో కలిపి తిరిగి చెల్లించాల్సిందిగా కోరారు.

రుణగ్రహీత/హామీదారు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడం చేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **17 అక్టోబర్ 2023న** నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **25-07-2023** నాటికి రూ. **2,51,412.04/- (రెండు లక్షల యాభై ఒక్క వేల నాలుగు వందల పన్నెండు రూపాయల నాలుగు పైసలు మాత్రమే)** మరియు వ్యయాలు మొ।। వాటితో కలిపి సదరు మొత్తం కొరకు **ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, కాశీబుగ్గ శాఖ, వరంగల్ జిల్లా** చార్జ్‌కు లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్–సెక్షన్ 8లోని నిబంధనలను గమనించాల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ**
వరంగల్ సిటీ, గిర్మాజీపేట, చార్‌బౌలి వద్ద గల 266 చదరపు గజాలు లేదా 222.37 చదరపు మీటర్ల విస్తీర్ణం జిడబ్ల్యుఎంసి ఇంటి నం. 9/310 (పాత), 9-4-23 (పార్ట్) కలిగిన ఇల్లు. సరిహద్దులు: తూర్పు: మహమూద్ ఇల్లు, కిష్టయ్య ఇల్లు మరియు ఇతరులు, పడమర: ఎండి. వలీ బాబా యొక్క ఇంటి నం. 9-4-23 (పార్ట్) మరియు 9-4-22, ఉత్తరం: 7 అడుగుల వెడల్పు మునిసిపల్ రోడ్డు, దక్షిణం: అమ్జాద్ పాషా మరియు ప్రకాష్ ఇల్లు.

**తేది: 17-10-2023** | సం/-
**ప్రదేశం: వరంగల్** | అధీకృత అధికారి/రీజినల్ మేనేజర్,
**అకౌంట్ నం.: Top Up/73129868505** | ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్.



**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**సైనసైటీస్ సతాయిస్తుందా..**



★నిరంతరం ముక్కు కారడం, తలనొప్పి, తుమ్ములు రావడం, స్వాసాడక పోవడం ఉంటే సంప్ర: డా.పావుశెట్టి శ్రీధర్, హోమియో ఫిజీషియన్, హన్మకొండ బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్, ఫైర్‌స్టేషన్ ఎదురుగా, HNK. సెల్: 9959638214.
NTW-315035

**WANTED**

★GNM నర్సులు, అనుభవం గల LAB టెక్నిషియన్స్ & OT అసిస్టెంట్స్ కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2PM
NTW-0305

★**రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల** సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో।। + వ।। + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

**మీ ఆదాయం, మీ చేతుల్లో**

★అందరు ఉన్న స్థితి నుండి ఉన్నతి స్థితికి చేరాలనుకునే వారికి శుభవార్త, పార్ట్/ ఫుల్ టైం పనిచేస్తూ నేలకు 50 వేల నుండి 1లక్ష వరకు సంపాదించుకునే అవకాశం. సంప్ర: 9848931457.
NTW-13453

**PLOT FOR SALE**

★**హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్,** కొహేడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

★**Hyd., బాలానగర్ మండలం, ద్వారకామాయి** ఆఫీసర్స్ కాలనీలో 300 Sq.yds. ఓపెన్ ప్లాట్ W/F (45'x60), పక్కా టైటిల్, LRS 6 నెలలు టైమ్, డైరెక్ట్ ఓనర్. Cont: 9441922102.
NT-081

**HMDA అప్రూవ్డ్ ప్లాటు**

★**దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA** పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**SHOP FOR RENT**

★**Shop for Rent at R.N.T.** Road, Chowrastha, Warangal, Telangana. Shop at Gold Merchant Area. Cell: 8247484904.
NT-320420

**HOUSE FOR SALE**



★Near: Water Tank, Nakkalagutta (Prime Location) Hanamkonda. 427 Sq.Yards House for Sale. Cont. 7731060830, 7036843690.
NTW-00

**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-315036

**BUSINESS OFFER**

★**ప్రముఖ కంపెనీలో.. ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్‌గా** నెలకు మీ పెట్టుబడిపై 10% డివిడెండ్, ప్రతిరోజు ఆదాయం, 24/7 any time బ్యాంక్ ద్వారా విత్ డ్రా. Free ట్రైనింగ్: 9392870811.
NT-318050

★నోరిస్క్ మీ పెట్టుబడికి 10% ఆదాయం ప్రతిరోజు పొందండి, వెజ్–నాన్ వెజ్ పచ్చళ్ళు/ కిరాణా ప్రొడక్ట్/మెస్ హోటల్/టిఫిన్ సెంటర్/ చికెన్ సెంటర్ కొరకు 1 లక్ష నుండి ఆపైన ఇన్వెస్ట్ చేయగలరు. సంప్ర।। 1 year అగ్రిమెంట్, సెల్ : 8143909459.
KMM-00

★శ్రీవిజయ లక్ష్మివెజ్–నాన్ వెజ్ పచ్చళ్ళు కొరకు సేల్స్‌మెన్స్ కావలెను. డైలీ 2 వేలు ఆదాయం & జిల్లా డిస్ట్రీబ్యూటర్ కావలెను. నెలకు 1 లక్ష వరకు ఆదాయం ఉంటుంది. ఆసక్తి గలవారు సంప్ర।। 9030585133
KMM-00

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
|---|---|
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565